# ఇశ్రాయేలీయులు - అన్యులు

విశ్రాంతి దినం (శనివారం) గూర్చి మాట్లాడుట ప్రారంభించిన గానే నామకార్థ క్రైస్తవులందరూ ఎంతో కంగారుపడిపోతూ ఉంటారు. చప్పున అది ఇశ్రాయేలీయులకే గాని మనకికాదు అని జవాబిస్తూ ఉంటారు. పెద్దపెద్ద క్రైస్తవనాయకులు, సంస్థానాధిపతులు, బిషప్పులు కూడా యీ విషయంలో అపవాది ద్వారా అంధత్వంతో మొత్తబడి, పట్టుబడి, బంధించబడి ఉన్నారని చెప్పడంలో ఏ మాత్రమూ సందేహించనవసరం లేదు. అసలు ఇశ్రాయేలీయులకూ - అన్యులకూ ఉన్న సంబంధ బాంధవ్యాలు వాక్యం ద్వారా పరిశీలిద్దాం.

“అప్పుడు ఇశ్రాయేలీయులు రామసేసు నుండి సుక్కోతుకు ప్రయాణమై పోయిరి వారు పిల్లలు గాక కాల్బలము 6 లక్షల వీరులు అనేకులైన అన్యజనుల సమూహమును, గొఱ్ఱెల, ఎద్దులు మొదలైన పశువుల మందయూ వారితో కూడా బయలుదేరెను.” నిర్గమ 12:37,38.

ఇశ్రాయేలీయులు సున్నతి సంబంధులు, ధర్మశాస్త్రం వారిది. నిబంధనలు వారివి. దేవోక్తులు వారివి. నియమనిబంధనలు, వాగ్దానములు వారివి. రోమా 3:1,2, 9:4.

అన్యులు సున్నతి సంబంధులు కారు. ఇశ్రాయేలీయులతో సహపౌరులు కారు. పరదేశులు, వాగ్దాన నిబంధనలు లేని పరజనులు, నిరీక్షణలేని వారు, లోకమందు సృష్టికర్తను కలిగియున్న వారు కాదు. ఎఫెసీ 2:12.

అన్యులు అంటే ఇశ్రాయేలీయులకు పాపులతో సమానం గలతీ 2:16, ఇశ్రాయేలీయులు అన్యులతో సహవాసం చెయ్యరు. అన్యుని ముట్టుకొనుటగాని చేయరు. అ॥కార్య 10:28, యోహాను 4:9. అందుకే ఇశ్రాయేలీయులు మెస్సయ్యతో పోరాడేటపుడు నేరం ఆరోపిస్తూ పాపులతో కలసి భుజించుచున్నా డనియూ, పౌలు విషయంలో గ్రీకు దేశస్థులను దేవాలయమునకు తెచ్చి అపవిత్ర పరుస్తున్నాడనియూ మాట్లాడుట జరిగినది.

విశ్రాంతి దినం ఇశ్రాయేలీయులదే గాని అన్యులది కానపుడు నిబంధనలు ఇశ్రాయేలీయులవే కాని అన్యులవి కావుగదా? కొత్త నిబంధన అన్యులదా? అన్యులో చేసాడా? ఈ సోదె క్రైస్తవులను సూటిగా ప్రశ్నించుచున్నాను సమాధానం చెప్పండి. లేక చదువుచున్న మీరైనా చెప్పండి. క్రొత్త నిబంధన అన్యులదా? అన్యులతో చేసాడా? ఈ వచనాలు చదివి మీ జ్ఞానాన్ని ప్రదర్శించండి. యిర్మీయా 31:31, హెబ్రీ 8:8,9. క్రొత్త నిబంధన కాలంలోనూ, పాతనిబంధన కాలంలోనూ అన్యులు ఇశ్రాయేలీయులనే వెంబడించాలి. మనము, మన తాతముత్తాతలు ఇశ్రాయేలీయులం కామని గుర్తించండి.

మరొకసారి ఎఫెసీ 2:12 చదవండి.

తలమెరసిపోయిన రేడియో ప్రసంగీకులను చూసాను. సోదె వ్రాతలు వ్రాస్తున్న నామకార్ధ క్రైస్తవ పత్రిక ఎడిటర్లను టచ్‌చేసుకుంటూ వచ్చాను. విశ్రాంతి దినం దగ్గరకు వచ్చేసరికి కప్పదాట్లు దాటుతున్నారు. వాక్యం ద్వారా ఏడవలేక రూమర్స్ మాట్లాడుతున్నారు. “బూరధ్వని” పత్రిక ఎడిటర్‌ని మెయిలింగ్ అడ్రస్సులు యివ్వమని అడిగితే పారిపోయి వెనకవాగుతున్నాడు పిరికిపంద. కోర్టుకి వెళతానన్న పెద్ద మనిషీ నేటికీ అచూకీ లేకుండా పోయాడు. ఇలాంటి చెత్త రకాలు ఎందరో ప్రజల్ని మోసం చేసి బ్రతుకుతున్నారు. అమాయకుల్ని చేసి అస్తులను సంపాదించుకుంటున్నారు.

శనివారం విశ్రాంతి దినం సృష్టికర్తదైతే, ఆదివారం రోమా దేశాన్ని లూసీఫర్ చేసుకున్నాడు. పీకపోయినా ఇశ్రాయేలీయులు ఆదివారం ఆరాధించారు. రోమన్ కథోలిక్ పోపు కేవలం ఇశ్రాయేలీయులకు అన్యజనాంగంలో సబ్బాతుని ఆచరించుచున్నవారికి మాత్రమే జడుస్తున్నాడు. రేపు రాబోయే అబద్ధపు మెస్సయ (అంత్యక్రీస్తు) రోమన్ కథోలిక్ నుండియేనని గ్రహించండి. ఈ ఆదివారపు ఆరాధికులంతా ప్రొటెస్టులం అని పేరుకు పిలవబడినా, వీరంతా వాడి తాలుకాయే.

ఒక అన్యుడు పస్కాని ఆచరించదలిస్తే యిశ్రాయేలీయుల విధి చొప్పనే చెయ్యాలి. ఈ వచనాలు చదవండి. నిర్గమ 12:9,38,43,44,45,48,49. సంఖ్యా 9:14,15,16,26,29,30.

అన్యుజనులకు రక్షణ యూదుని నుండియే కలుగుచున్నది. యోహాను 4:22, అ॥కార్య 18:6.

అన్యజనులైన మనకూనూ ఇశ్రాయేలీయులకునూ సమాన పరమును గ్రహించాడు. అ॥కార్య 10:46,47. అ॥కార్య 15:8,9

అన్యజనులైన మనము ఇశ్రాయేలీయులతో అంటుకట్టబడ్డాం. రోమా 11:13,17-24, అతిశయించే మనస్సుగాని, కమాండ్ లేక డిమాండ్ చేసే అధికారం మనకు లేదు. కృపద్వారా ఇశ్రాయేలీయులతో సహపౌరులం అయ్యాం.

అన్యులమైన మనము ఇశ్రాయేలీయుల నిబంధనా వాగ్ధానములతో, వారికి మనకూ ఉన్న మధ్య గోడయైన ద్వేషమును పడగొట్టి సమానత్వం అనుగ్రహించాడు. కొలస్సీ 2:11-15. అ॥కార్య 11:12,15,17,18.

అన్యజనులు యూదుని చెంగుపట్టుకొని యావెనిస్తుతించడాన్కి వెళ్ళుచున్నారు. జెకర్యా 8:21-23.

అన్యులు ఇశ్రాయేలీయులు సమాజ మందిరాలలో ఆరాధించుట అపోస్తలుల కార్యములలో చూడగలం.

సాతాను క్రైస్తవులు ఏమంటున్నారంటే అన్యులువేరు ఇశ్రాయేలీయులు వేరు అని విడగొడుతున్నారు. కానేకాదని గ్రహించండి. యెషయా 56:1-6 వరకూ చదవండి. అన్యజనాంగం విశ్రాంతి దినాన్న పాటిస్తున్నారు.

నికోదేములాంటి ఒక క్రైస్తవ బోధకుడు "సున్నతి కూడా పొందాలా?" అని ప్రశ్నించాడు. చక్కటి చాకు చూసుకొని స్మూత్‌గా సున్నతి పొందమని నేను గాని బైబిలు గాని అన్యులైన మనకు బోధించలేదే, అన్యజనాంగాన్కి యివి మాత్రమే వద్దన్నాడు. గాని విశ్రాంతిదినం గూర్చి కాదని గ్రహించి, ఈ వచనాలు చదవమని పనినయముగా మనవిచేయుచున్నాను. అ॥కార్య 15:1-21 గనుక సందేహములుంటే అడగండి. అంతేగాని పనికిమాలిన స్టేట్‌మెంట్స్ చెయ్యుడంమంచిదికాదు. ఇశ్రాయేలీయులు కఠిన పర్చబడినదికూడా మన రక్షణ కొరకే అని ఉంది. బలులు, సున్నతి నైవేద్యములు మొ॥గు కొన్ని మాత్రమే నిలిపివేయబడినవి. గాని విశ్రాంతిదినము, ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదని గ్రహించండి. మత్తయి 5:17, ఇశ్రాయేలీయులతో అన్యులకు సమానపరం, సమానత్వం అనుగ్రహించినపుడు, యిశ్రాయేలీయులతో అన్యులు సమాజ మందిరాలలో ఆరాదించుచున్నపుడు, విశ్రాంతి దినం కొట్టివేయబడిన దెక్కడ? విశ్రాంతి దినం కొట్టివేయబడిందని బోధించేవాడుగాని,

లేక ధర్మశాస్త్రం కొట్టివేయబడిందని బోధించే వాడుగాని ఎవడైనాకానివ్వండి. వాడు సాతాను సంబంధి.

మోసపోకండి యావె వెక్కిరింపబడదు. మీరు అశ్రయించిన ఆదివారపు ఆరాధికులు కళ్ళు ధనమంతునిలా నరకంలో తెరవబడతాయి. ఎందుకంటే వారి ఆరాధనారోజును ప్రవేశపెట్టినవాడు ఆపవాది కుమారుడైనపోపు. ఆరని అగ్నిలో మనస్సు మార్చుకోలేరు, కనుక అభిమానం ముఖస్తుతి, మోమాటం వదిలి సత్యాన్ని అంగీకరిస్తారోపాఠకులారా మీరే తేల్చుకోండి. ఆదివారపు ఆరాధనలు జరుపు నాయకులందరూ వాక్య విరోధులు. వీళ్ళ తెలివి, యుక్తి. ప్రజ్ఞ, బోధ, వాక్యంతెల్సిన వారి మధ్య పటాపంచలవ్వవలసినదే. బ్రతక లేక బోధకులు, లగ్జరీ కొరకు నాయకులు అడుతున్న నాటకాలు దిక్కులేక విశ్వాసులు, వంతపాడుతున్నారు, సాతాను తంత్రములు మేము ఎరుగనివికావు.

ఆదివారంపు ఆరాధికులారా, యెజెబెలు బిడ్డల్లారా ఏమిటి మీ స్థితి? ఎంతకాలం మీ మోసం? విశ్వాసుల్లారా నేడైనా కళ్ళు తెరవండి. అజ్ఞానంలో బ్రతకక, అపవాది బోధకుల ద్వారా మోసపోక సత్యాన్ని గ్రహించిస్వతంత్రులుకండి. సందేహములుంటే వ్రాయండి.

వివరములకు సంప్రదించండి :

**A.O.T.L.E**

మలికిపురం - 533 253, ఫోన్ : 08862 - 227613 సెల్ : 9908831613